సాక్షి
అనకాపల్లి
బుధవారం, 8, మే, 2024

అమర్‌నాథ్‌ను పరిచయం చేస్తున్న సీఎం జగన్







మేమంతా సిద్ధం : నినదిస్తున్న గాజువాక జనం



అబద్ధాల కోరులపై జన సూరీడు నిప్పులు

- పారిశ్రామికవాడలో పోటెత్తిన జనం
- గాజువాకకు ఉప్పొంగిన జన ప్రవాహం
- రోడ్లు కిక్కిరిసిపోవడంతో మిద్దెలెక్కిన అభిమానం
- వన్స్ మోర్ సీఎం నినాదాలతో హోరెత్తిన ప్రాంగణం
- చంద్రబాబు బూటకపు వాగ్దానాలను ఎండగట్టిన సీఎం జగన్

మోసాలు.. అబద్ధాలు.. వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ అయిన చంద్రబాబుకు చరమగీతం పాడాలని అతడు పిలుపిస్తే జనవాహిని కదలి కెరటాల ఘోషతో స్పందించింది. రాష్ట్రాన్ని తోడేళ్ల గుంపులా పీక్కుతిన్న.. మళ్లీ తినేందుకు అబద్ధాలకు రెక్కలు కట్టిన మేనిఫెస్టోతో వస్తున్న పచ్చ నేతల దురాగతాలు, కుట్రలను అతడు లెక్కలతో వివరిస్తే.. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీని తరిమికొడతామని ప్రజావళి మేఘాల గర్జనలా నినదించింది. విలువలు.. విశ్వసనీయతతో ఐదేళ్లు పాలన సాగించిన తనను ఆశీర్వదించమని అభ్యర్థిస్తే.. మలయమారుతం పలకరించినట్టు ముక్తకంఠంతో దీవించింది. గాజువాకలో పోటెత్తిన జనసంద్రం.. బంగారు భవిష్యత్‌కు సజీవ సాక్ష్యంగా కనిపించింది. ప్రజాసేవే పరమావధిగా నిస్వార్థంగా పనిచేస్తే.. ప్రకృతి సైతం సహకరిస్తుంది. పేదల కడుపు నింపడమే లక్ష్యంగా చిత్తశుద్ధితో కర్తవ్యం నిర్వర్తిస్తే సమస్త దేవగణమే అండగా కదలివస్తుందంటారు. ఇందుకు మంగళవారం గాజువాకలో జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సభ ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది. వాతావరణం అనూహ్యంగా చల్లబడటంతో గాజువాక పులకించింది. అభిమాన నేతను చూడాలన్న తపన.. ఆయన చెప్పేది వినాలన్న ఉత్సుకత.. ప్రత్యక్షంగా ఆయనకు మద్దతు తెలపాలన్న లక్ష్యంతో ఉప్పెనలా తరలివచ్చిన జనంతో కిక్కిరిసింది.

సాక్షి, విశాఖపట్నం/గాజువాక:

పారిశ్రామికవాడ జనసునామీని తలపించింది. పాత గాజువాక జంక్షన్ జనసందోహంతో నిండిపోయింది. సాయంకాల సమయంలో.. చల్లని వాతావరణంలో తమ అభిమాన నేత, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు ఉప్పెనలా జనం కదలివచ్చారు. చెక్కు చెదరని ఉత్సాహంతో వేలాది మంది కేరింతలు.. విజిల్స్‌తో పాత గాజువాక 80 ఫీట్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభ హోరెత్తింది. అటు కూర్మనపాలెం.. ఇటు అక్కిరెడ్డిపాలెం.. అటు పెదగంట్యాడ.. ఇటు కొత్త గాజువాక వైపు రహదారులు జనంతో కిటకిటలాడాయి. పాత గాజువాక జంక్షన్ నుంచి పెదగంట్యాడ వైపు రహదారి జన ప్రవాహంలా తలపించింది. రోడ్లన్నీ జనాలతో కిక్కిరిసిపోవడంతో అభిమాన నేతను చూసేందుకు చాలా మంది మేడలెక్కారు.

జై జగన్ నినాదాల హోరు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. సీఎం.. సీఎం.. అనే నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది. అన్నా.. నిన్ను మళ్లీ సీఎంగా చేసుకునేందుకు సిద్ధం అంటూ యువత ప్లకార్డులు ప్రదర్శించింది. 2014ఎన్నికల్లో చంద్రబాబు,జనసేన,బీజేపీ ఉమ్మడిగా ఇచ్చిన మేనిఫెస్టో బ్రోచర్‌ను చూపిస్తూ అందులో ఒక్క హామీనైనా చంద్రబాబు నెరవేర్చాడా అని సీఎం జగన్ ప్రశ్నించగా..'చంద్రబాబు వద్దు.. జగనన్నే ముద్దు' అంటూ నినాదాలు చేశారు. ఒక వైపు చంద్రబాబుచేస్తున్న కుట్రలు,బూటకపు వాగ్దానాలను చీల్చి చెండాడుతూనే.. మరోవైపు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం,అభివృద్ధిని సీఎం ప్రజలకు వివరించిన తీరు ఆలోచింపజేసింది.

స్టీల్‌ప్లాంట్ భవితవ్యం మీ చేతుల్లోనే..

మోదీ, చంద్రబాబు, దత్తపుత్రుడు ముగ్గురూ కలిసి 2014లో మాదిరి మోసం చేయడానికి మళ్లీ మీ ముందుకు వస్తున్నారని, మోసపోవద్దని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో సూపర్ సిక్స్ అంటూ ఆమోదయోగ్యం కాని హామీలతో చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతున్నారని, ఎవరూ నమ్మవద్దన్నారు. గాజువాక నియోజకవర్గంలో టీడీపీని గెలిపిస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకానికి మద్దతు పలికినట్లేనని.. వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేస్తానని అన్న మరుక్షణమే.. జై జగన్.. జై విశాఖ..అంటూ హర్షాతిరేకాలతో కేరింతలు కొట్టారు. వన్స్ మోర్ సీఎం.. వుయ్ వాంట్ విశాఖ రాజధాని అంటూ నినాదాలు చేశారు.

సీఎం పర్యటన సాగిందిలా..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలో ఉదయం 9.30 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి రాజానగరం చేరుకున్నారు. అక్కడ బహిరంగ సభ అనంతరం విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. విశాఖ నుంచి హెలికాప్టర్‌లో శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వెళ్లారు. అక్కడ ప్రచారం ముగించుకుని సాయంత్రం 5.50 గంటలకు పాత గాజువాక సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఇక్కడ సీఎం జగన్ ప్రసంగం 40 నిమిషాల పాటు సాగింది. అనంతరం విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి 7.07 గంటలకుగన్నవరంఎయిర్‌పోర్టుకుబయలుదేరారు.

రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలి

వైఎస్సార్ సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌లను బస్సుపై నుంచి సీఎం జగన్ పరిచయం చేశారు. నా తమ్ముడు.. యువకుడు.. ఉత్సాహవంతుడు అమర్‌పై మీ చల్లని దీవెనలు ఉంచాలని.. అమర్‌నాథ్‌ను గెలిపించి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు విశాఖ వ్యతిరేకమని యావత్ దేశానికీ మేసేజ్ పంపాలని పిలుపునిచ్చారు. పొరపాటున టీడీపీకి ఓటు వేసి గెలిపిస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకానికి మద్దతు తెలిపినట్లే అని గుర్తుంచుకోవాలన్నారు. నాకు తల్లిలాంటిది.. నా అక్క బొత్స ఝాన్సీపై మీ చల్లని దీవెనలు ఉంచాలని.. విశాఖ ఎంపీగా పోటీ చేస్తున్న ఆమె మీమంచి కోసం పనిచేస్తుందని తాను బలంగా నమ్ముతున్నానన్నారు.ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఇద్దరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కో–ఆర్డినేటర్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, ఉమ్మడి విశాఖ డిప్యూటీ రీజినల్ కో–ఆర్డినేటర్ తిప్పల నాగిరెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఎమ్మెల్యే అభ్యర్థులు ఎంవీవీ సత్యనారాయణ, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కె.కె రాజు, ఆడారి ఆనంద్‌కుమార్, వాసుపల్లి గణేష్ కుమార్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి తదితరులు పాల్గొన్నారు.



గిరాగిరా తిరుగుతోంది ఫ్యాను..



గెలిపించేందుకు సంసిద్ధం

మోదీ వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలి

- సీఎం జగన్ అవినీతిరహిత పాలన దేశానికే ఆదర్శం
- స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఊసెత్తని ప్రధాని: ఎంపీ సత్యవతి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ సత్యవతి

తుమ్మపాల: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ ఐదేళ్లలో అందించిన అవినీతి రహిత పాలన దేశానికే ఆదర్శమని, రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్‌సీపీ భారీ మెజార్టీతో గెలుపొంది అధికారం చేపడుతుందని ఎంపీ బి.వి.సత్యవతి అన్నారు. పట్టణంలోని ఎంపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్రప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు ఇవ్వవలసిన రూ.48 వేల కోట్లు మంజూరు చేస్తే రెండు మూడేళ్లలో పూర్తిచేసి ప్రజలకు అందిస్తామనిచెప్పారు అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వం ఇచ్చిన రూ.15 వేల కోట్లను గత టీడీపీ ప్రభుత్వం ఏటీఎంలా వాడుకుందని ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ మంత్రులు అనేక సార్లు మాట్లాడిన విషయాన్ని గుర్తుచేశారు. అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిన జగన్ ప్రభుత్వానికి అవినీతిని అంటగడుతూప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలన్నారు. రైల్వే జోన్‌కు రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇవ్వలేదంటూ అవాస్తవాలు చెప్పడం నరేంద్ర మోదీకి తగదన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై ప్రజలను పక్కదారి పట్టించేలా ఉన్న చంద్రబాబు మాటలకు బీజేపీ వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందని చెప్పారు. ప్రత్యేక హోదాపై మోదీని టార్గెట్ చేస్తూ చంద్రబాబు ధర్మ పోరాట దీక్షలు చేశారని,అదే చంద్రబాబుకు మద్దతుగా ఇప్పుడు నరేంద్ర మోదీ మాట్లాడడంతో ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయారన్నారన్నారు. స్టీల్‌ప్లాంట్ ఊసెత్తని మోదీకి ఈ ప్రాంతంలో మాట్లాడే అర్హత లేదన్నారు. వైఎస్సార్‌సీపీ..మూతపడిన చక్కెర కర్మాగారాలను తెరిపించే ప్రయత్నం చేసిందని,కార్మికులకు బకాయిలను పూర్తిగా చెల్లించిందని చెప్పారు. పాచిపోయిన లడ్డూలు, చెంబుడు నీళ్లు, మట్టిని అమరావతికి తెచ్చారని విమర్శించిన మరో నాయకుడు పవన్ కల్యాణ్‌తో ఇప్పుడు మోదీ ఎలా జత కట్టారో అర్థం కావడం లేదన్నారుడిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు స్వగ్రామం వెళ్లి కుటుంబ వ్యవహారాల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి సి.ఎం.రమేష్ తల దూర్చి రాజకీయాలు చేయాలనుకోవడం సమంజసం కాదన్నారు.

మీ సంగతి చూస్తాం

- కొణతాల సోదరుడి బెదిరింపులు
- పాత క్యాడర్‌కు పెదబాబు హెచ్చరికలు
- వారు ఎదురుతిరగడంతో తోక ముడిచిన వైనం



తుమ్మపాల: మూడు పార్టీలు కలిసినా అనకాపల్లిలో ఎదురీత తప్పలేదు. 15 సంవత్సరాలు ప్రజలకు దూరంగా ఉన్న కొణతాల రామకృష్ణను చాలామంది గుర్తు పట్టడం లేదు. దీనికితోడు ఆనాటి ఆయన సోదరుల ఆగడాలు గుర్తుకు తెచ్చుకొని.. ఆ తలనొప్పి మాకొద్దు బాబోయ్ అంటున్నారు. 2004లో కొణతాలను గెలిపించి మూడు శాఖల మంత్రిని చేసిన వైఎస్సార్ అభిమానులను పక్కన పెట్టి తన సోదరుల సంపద సృష్టికే పరితపించిన కొణతాల.. 2009 ఎన్నికల్లో పరాజయం పాలై అనకాపల్లిని వదిలి విశాఖకు మకాం మార్చేశారు. తనను నమ్ముకున్న క్యాడర్‌ను గాల్లో వదిలేశారు. ఆనాటి కొణతాల వర్గమంతా వైఎస్సార్‌సీపీలో చేరి ఇప్పుడు సర్పంచ్, ఎంపీటీసీ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ తదితర పదవుల్లో ఉన్నారు. 2019లో గుడివాడ అమర్‌నాథ్ వెంట నడిచిన వీరంతా ఇప్పుడు ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ గెలుపునకు కృషి చేస్తున్నారు. 15 ఏళ్ల తర్వాత ప్రజల్లోకొచ్చిన కొణతాల జనసేన పార్టీలో చేరి, టీడీపీ, బీజేపీ పొత్తుతో అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగంలోకి దిగారు. కానీ క్యాడర్ కరువై విలవిల్లాడుతున్నారు. తమ పాత వర్గమంతా కొణతాల గెలుపు కోసం పనిచేయాలని ఆయన సోదరుడు పెదబాబు కోరినప్పటికి ప్రయోజనం లేకపోయింది. దీంతో కనీసం కొణతాలకు వ్యతిరేకంగా చురుగ్గా పనిచేయకుండా గమ్మున కూర్చోవాలని ఆయన తెరవెనుక బెదిరింపులకు దిగుతున్నారట. కొందరు నాయకులకు ఫోన్లు చేసి అసభ్య పదజాలంతో మాట్లాడుతూ.. మీ సంగతి చూస్తానంటూ దురుసుగా మాట్లాడుతున్నారట. మీ బెదిరింపులకు ఎవరు భయపడతారని, మా మీద మీ పెత్తనమేమిటని వారంతా ఎదురుతిరగడంతో చేసేది లేక పెదబాబు మిన్నకుండిపోయారట. కొణతాల రామకృష్ణ మంత్రిగా ఉన్న కాలంలో అనకాపల్లికి చేసిందేమీ లేదు. ప్రజలు ఆయన్ను కలిసి సమస్యలు చెప్పుకునే పరిస్థితి ఏనాడూ లేదు. నియోజకవర్గంలో పాలన, అధికారం మొత్తం ఆయన సోదరులు పెదబాబు, రఘుబాబులదే. వ్యాపారులను బెదిరించి నెలవారీ మామూళ్లతో దోచుకున్నారు. సమస్యలపై వస్తే గంటలపాటు నిల్చోబెట్టేవారు. వారి ఆగడాలతోనే కొణతాల పరాజయం పాలయ్యారని అనకాపల్లిలో అందరూ చెప్పేమాట. తాను గెలిస్తే వారి ఆగడాలకు అడ్డుకట్ట వేస్తానని, రాజకీయాల్లో వారి పాత్ర లేకుండా చేస్తానని మద్దతిస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు కొణతాల ఇచ్చిన హామీ పెదబాబు బెదిరింపులతో మూలకు చేరింది.

చందనోత్సవానికి పటిష్ట బందోబస్తు


8లో

- ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు
- క్యూలైన్లు పరిశీలించిన సీపీ రవిశంకర్

పేదల పొట్ట కొడుతున్న చంద్రబాబు

- రైతులు, విద్యార్థులు, మహిళలపై కక్షసాధింపు
- విద్యాదీవెన, ఇన్‌పుట్ సబ్సిడీ నిధుల విడుదలకు మోకాలడ్డు
- బీజేపీతో పొత్తు.. ఈసీపై ఒత్తిళ్లు
- బూడి ముత్యాలనాయుడు ధ్వజం

అనకాపల్లి: పేదలపై చంద్రబాబు కక్షసాధిస్తున్నారని, అమలులో ఉన్న పథకాలను కూడా వారికి అందకుండా కుట్రలుపన్నారని ఉపముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు విమర్శించారు. తన కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. బీజేపీతో పొత్తు తరువాత మారిన పరిస్థితులను అడ్డుపెట్టుకుని చంద్రబాబు దారుణాలకు ఒడిగడుతున్నారని, ఆయన ఫిర్యాదులతోనే డీబీటీ పథకాల కింద నిధుల విడుదలకు ఈసీ నిరాకరిస్తోందని తెలిపారు. ఎన్నికల కమిషనా లేక ఎన్డీయే కమిషనా అనే అనుమానం కలుగుతోందని చెప్పారు. చంద్రబాబు ఫిర్యాదు ఇవ్వడం, వెంటనే నిజానిజాలతో సంబంధం లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. చంద్రబాబు తన ఎత్తులను, జిత్తులను ప్రయోగించి ఈసీపై ఒత్తిడి తెచ్చి పథకాలను అడ్డుకుంటున్నారని, దీని వల్ల లక్షల మంది లబ్ధిదారులకు ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. విద్యాదీవెన కింద 9,44,665 మంది విద్యార్థులకు రూ.708.7 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ అందాల్సి ఉందన్నారు. 4,19,583 మంది రైతులకు ఇవ్వాల్సిన రూ.1,294 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని కూడా అడ్డుకున్నట్టు డిప్యూటీ సీఎం బూడి తెలిపారు. చేయూత, ఈబీసీ నేస్తం, ఆసరా పథకాల లబ్ధిని అందించే విషయంపై ఈసీ ఇంకా తేల్చకపోవడం దారుణమని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 26,98,931 మందికి ఇవ్వాల్సిన రూ.5,065 కోట్ల చేయూత, 4,19,583 మందికి రూ.629 కోట్ల ఈబీసీ నేస్తం, రూ.1839 కోట్ల ఆసరా నిధుల విడుదలను చంద్రబాబు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో డీబీటీ పద్ధతి ద్వారా నగదు జమచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, అనకాపల్లి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు బి.కాశీవిశ్వనాథం, పార్టీ పార్లమెంట్ ఉప పరిశీలకుడు కొండా రాజీవ్, జిల్లా గ్రీవెన్ సెల్ అధ్యక్షుడు కాండ్రేగుల విష్ణుమూర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి ముత్యాలనాయుడు

అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్

- కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

తుమ్మపాల: జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్టు కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి తెలిపారు. పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఏజెంట్లతో మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ నియోజకవర్గంలో (పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గంతో కలిపి) 15,96,916 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో 4,449 మంది సరీ్వసు ఓటర్లు ఉన్నారన్నారని తెలిపారు. 1,828 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 1,859 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,927 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 7,480 మంది ఇతర పోలింగ్ అధికారులు, 380 మంది సూక్ష్మపరిశీలకులను నియమించినట్టు చెప్పారు. 85 సంవత్సరాలు నిండిన, దివ్యాంగులైన వెయ్యి మంది హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేయగా, వారిలో 880 మంది ఆ అవకాశాన్ని వినియోగించుకున్నట్టు తెలిపారు. అత్యవసర సేవలకు చెందిన 1,340 మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్‌కు అనుమతివ్వగా ఇప్పటి వరకు 341 మంది వినియోగించుకున్నట్టు చెప్పారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న 11,518 మంది సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేయగా ఈ నెల 6వ తేదీ నాటికి వారిలో 5,126 మంది ఓటు వేశారన్నారు. పార్లమెంటుకు పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ తమ బూత్ ఏజెంట్లను నియమించాలని తెలిపారు. ఇతర నియమ నిబంధనలను గురించి వివరించారు. ఈ సమావేశంలో డీఆర్వో బి.దయానిధి, నోడల్ అధికార్లు ఏపీఎంఐపీ ఏడీ జి.వి.లక్ష్మి, మత్స్యశాఖ డీడీ పి.ప్రసాదు, పశుసంవర్ధక శాఖ జేడీ బి.ప్రసాదు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు డి.రామ్మూర్తి, వివిధ పార్టీల అభ్యర్థుల ఏజెంట్లు పి.ఉమాదేవి (బీఎస్పీ), వి.అభిషేక్ (కాంగ్రెస్), పి.ప్రకాశరావు (పిరమిడ్ పార్టీ), ఎం.సంగీత్ (బీజేపీ), ఎ.అనిల్ కుమార్ (వైఎస్సార్‌సీపీ), ఎస్‌కే భాషా (ఇండిపెండెంట్) పాల్గొన్నారు.



జిల్లాలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియను వివరిస్తున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

పోలింగ్ కేంద్రాల్లో పూర్తి సౌకర్యాలు

జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్‌శెట్టి ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన కుర్చీలు, బల్లలు, విద్యుత్, తాగునీరు, దివ్యాంగులకు ర్యాంపు, వీల్ చైర్, మరుగుదొడ్డి, దివ్యాంగ ఓటర్లకు సహాయకుడు విధిగా ఉండాలన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరాకు జనరేటర్, నీడ కోసం టెంటు ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఏర్పాట్లకు ఎన్నికల నిధుల నుంచి ఖర్చు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో తగిన భద్రతతో పాటు అగ్నిమాపక పరికరాలు కూడా సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లాలో 340 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పటిష్టమైన బందోబస్తు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, నోడల్ అధికారులు ఎస్‌డీసీలు సుబ్బలక్ష్మి, కె.రమామణి, జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి మంజులవాణి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎ.హేమంత్, సీపీవో జి.రామారావు, డీఆర్డీఏ పీడీ శచీదేవి, డీఎస్‌వో కె.వి.ఎల్.ఎన్. మూర్తి పాల్గొన్నారు.

క్లుప్తంగా

అల్లూరికి ఘన నివాళి



అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి

సాక్షి,పాడేరు: విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పూలమాలవేసి నివాళులర్పించారు. తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గిరిజన చరిత్రలో అల్లూరి సీతారామరాజుకు ఉన్న ప్రాధాన్యంతోనే సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆయన పేరుతో జిల్లాను ఏర్పాటు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నరసింగరావు, చింతపల్లి ఎంపీపీ, జడ్పీటీసీలు కోరాబు అనుషా దేవి, పోతురాజు బాలయ్యపడాల్, మండల అధ్యక్షుడు మోరి రవి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, ఎంపీటీసీ నరసింహమూర్తి,సర్పంచ్ గబ్బాడ చిట్టిబాబు పాల్గొన్నారు.

కేజీహెచ్ ట్రైబల్ సెల్ ఆకస్మిక తనిఖీ



కేజీహెచ్ ట్రైబల్ సెల్‌లో రిజిస్టర్లు తనిఖీ చేస్తున్న డాక్టర్ జమాల్ బాషా

మహారాణిపేట : కేజీహెచ్‌లోని ట్రైబల్ సెల్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లా (ఏఎస్ఆర్) వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జమాల్ బాషా మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ల రిజిష్టర్లు, బ్లడ్ బ్యాంకు, మందుల పంపిణీ వివరాలను పరిశీలించారు. అనంతరం డాక్టర్లు, సిబ్బందితో మాట్లాడారు. వైద్య సేవలపై ఆరా తీశారు. రోగుల పరిస్థితిని వారితో వచ్చిన బంధువులకు వివరించాలని వైద్యులకు, సిబ్బందికి తెలిపారు. ఈ తనిఖీల్లో డాక్టర్ రవీంద్ర, డాక్టర్ సంపత్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచార పర్వం



యలమంచిలి పట్టణంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి రమణమూర్తి రాజు



అనకాపల్లి గాంధీబొమ్మజంక్షన్ వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్



రోలుగుంట మండలం కొమరవోలులో వర్షంలోనూ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ



నర్సీపట్నం మున్సిపాలిటీ 26వ వార్డులో కరపత్రం అందజేసి ఓటు వేయమని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్



దేవరాపల్లి మండలం కొత్తపెంటలో భారీగా హాజరైన ప్రజలకు అభివాదం చేస్తున్న మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ



కోటవురట్ల మండలం రాట్నాలపాలెంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి జోగులుకు హారతినిస్తున్న మహిళలు

దేవరాపల్లిలో టీడీపీకి మరో బిగ్ షాక్

- 25 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



దేవరాపల్లి నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ

దేవరాపల్లి : మండల కేంద్రంలో టీడీపీకి మరో బిగ్ షాక్ తగిలింది. ఇప్పటికే కీలకమైన పలువురు టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీలో చేరిన సంగతి విదితమే. తాజాగా టీడీపీకి చెందిన మరో 25 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. తారువలో సోమవారం రాత్రి మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ వీరందరికీ పార్టీ కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపద సమయంలో అండగా నిలవడంతో పాటు తన దృష్టికి తీసుకువచ్చిన ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు నాయకత్వంపై ఆకర్షితులమై వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఎంపీగా బూడి ముత్యాలనాయుడును, ఎమ్మెల్యేగా ఈర్లె అనురాధను భారీ మెజార్టీతో గెలిపించేందుకు తామంతా కష్టపడి పని చేస్తామని వారంతా ముక్త కంఠంతో స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో సబ్బవరపు కొండలరావు, వెలుసూరి అప్పారావు, కంకడాల సన్నిబాబు, గంగవంశం సంతోష్, కాటపల్లి దేముడు, మూనూరి సన్నిబాబు, కాటపల్లి వంశీ, కాటపల్లి త్రిమూర్తులు, మలుగు అప్పారావు, కణితి విశాల్ కుమార్, రంధి సన్ని, వెలుసూరి ప్రేమ్, కంకడాల రాజు, కండేపల్లి దాసు, రంధి గౌరీష్, కండేపల్లి భరత్‌కుమార్, ఆతవ భరత్‌కుమార్, వెలుసూరి అర్జున, సబ్బవరపు శివ ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బాబురావు, కొప్పల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డా. సింహాచలంనాయుడు, సీనియర్ నాయకులు లలితనాయుడు, అప్పలరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ రమణ, రాంబాబు, త్రినాథ్, కొరుపోలు శ్రీను, వరదపురెడ్డి రమేష్ పాల్గొన్నారు.

మోదీ సభతో ఒరిగిందేమిటి?

- ప్రత్యేక హోదా, విభజన హామీల ప్రస్తావన లేదు
- రైల్వే జోన్‌పై కేంద్రం దొంగ నాటకాలు
- ఉక్కు ప్రైవేటీకరణపై సీఎం రమేష్ గాలి మాటలు
- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకన్న ధ్వజం



దేవరాపల్లిలో విలేకర్లతో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకన్న

దేవరాపల్లి : ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజలను ప్రధాని నరేంద్ర మోదీ పసలేని ప్రసంగాలతో మరోమారు మోసగించారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి.వెంకన్న విమర్శించారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సీపీఎం మండల కార్యదర్శి బి.టి.దొరతో కలిసి మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై ప్రధాని కనీసం నోరు మెదపక పోవడం దుర్మార్గమని వెంకన్న అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయమై తమ వైఖరిని వెల్లడించకుండా ప్లాంట్‌ను ప్రైవేటీకరించే మోదీని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు ప్రశంసలతో ముంచెత్తడం అత్యంత దారుణమన్నారు. అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ తనను గెలిపిస్తే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేస్తానని, ప్రధానమంత్రితో తనకు అత్యంత సాన్నిహిత్యం ఉందని ఊదరగొట్టిన రమేష్ ఆ విషయం మోదీతో ఎందుకు చెప్పించలేక పోయారని ఎద్దేవా చేశారు. సీఎం రమేష్‌వి గాలి మాటలేనని తేలిపోయిందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఉపసంహరణ, సొంత గనుల కేటాయింపు తదితర ప్రాధాన్యత అంశాలను మోదీ ఎన్నికల ప్రచార సభలో ప్రస్తావించక పోవడం దారుణమన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజల మనోభావాలను పట్టించుకోని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రైల్వే జోన్‌పై సైతం కేంద్రం దొంగ నాటకాలను ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌ను, అతనికి మద్దతిస్తున్న టీడీపీ, జనసేన పార్టీల అభ్యర్థులను చిత్తుగా ఓడించి దేశ ఐక్యతను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని ప్రజలకు సీపీఎం నేత డి. వెంకన్న పిలుపునిచ్చారు.

చంద్రబాబు కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి



విలేకరులతో మాట్లాడుతున్న కొండా రాజీవ్

అనకాపల్లి: పేద ప్రజలకు రాష్ట్రంలో అనే సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు అడ్డుకోవడం అన్యాయమని జిల్లా పార్లమెంట్ ఉప పరిశీలకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండా రాజీవ్ అన్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు కార్యాలయంలో మంగళవారం రాత్రి జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే ఓర్వలేని చంద్రబాబు అడ్డుకున్నారని ఆయన పేర్కొన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు పసుపు, కుంకుమ కింద నగదు జమచేస్తుంటే అప్పటి ఈసీ ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. ఇప్పుడు సీఎం జగన్ మోహన్‌రెడ్డి లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేస్తుంటే అభ్యంతరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వలంటీర్ వ్యవస్థను నాశనం చేసిన చంద్రబాబుకు ఈ ఎన్నికల్లో ప్రజలు గట్టి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. పై నిర్ణయాన్ని ఈసీ పునః పరిశీలించాలని ఆయన కోరారు. పొత్తు పెట్టుకున్న పార్టీలకు అనకాపల్లి జిల్లాలో ఎంపీ అభ్యర్థి లేక, కడప నుంచి దిగుమతి చేసుకున్నారని అన్నారు. పదవులు ఇతర జిల్లా వ్యక్తులకు కట్టబెడితే, స్థానికులు పార్టీల జెండాలు మోసే బానిసలుగా బతకాలా..? స్థానిక బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి పాల్గొన్నారు.

సింహాద్రి ఎన్టీపీసీకి ఎక్సలెన్స్ అవార్డు



అవార్డు అందుకుంటున్న హెచ్‌ఆర్ డీజీఎం మహాపాత్ర



సింహాద్రి ఎన్టీపీసీకి దక్కిన ఎక్సలెన్స్ ప్లాటినం అవార్డు

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీ 2023 సంవత్సరానికి అపెక్స్ ఇండియా ఫౌండేషన్ ద్వారా సీఎస్సార్ ఎక్సలెన్స్ విభాగంలో ప్రతిష్టాత్మకమైన ప్లాటినం అవార్డును పొందడం చాలా సంతోషంగా ఉందని సంస్థ హెచ్‌ఆర్ డీజీఎం శ్రీమంత మహాపాత్ర అన్నారు. ఈ నెల 4న ఢిల్లీలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని అపెక్స్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధుల నుంచి ఎక్సలెన్స్ అవార్డును ఆయన స్వీకరించారు. సమాజ అభివృద్ధి, స్థిరమైన పద్ధతులను పాటించినందుకు ఎన్టీపీసీ సింహాద్రికి ఈ అవార్డు దక్కిందని చెప్పారు. సామాజిక బాధ్యతలో అత్యుత్తమ విజయాలు సాధించిన వివిధ కార్పొరేట్ పరిశ్రమలను ప్రోత్సహించడమే లక్ష్యంగా అపెక్స్ ఇండియా ఫౌండేషన్ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది. విద్య, పర్యావరణం, ఆరోగ్యం, సంరక్షణ కార్యక్రమాలపై చుట్టుపక్కల గ్రామాల ప్రజల జీవన ప్రమాణాలపై సింహాద్రి ఎన్టీపీసీ చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధను ప్రోత్సహించడమే ఈ అవార్డు ముఖ్య ఉద్దేశం.

రూ.10 లక్షల విలువైన మద్యం పట్టివేత



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం బాక్సులు



పట్టుబడ్డ మద్యంతో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం

- 5,833 మద్యం క్వార్టర్ సీసాలు స్వాధీనం

చోడవరం రూరల్: ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెట్టడానికి భారీ ఎత్తున అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం మంగళవారం పట్టుకుంది. వీటి విలువ పది లక్షల రూపాయల వరకు ఉంటుందని అంచనా. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నంబర్ -4 ఇన్‌చార్జి సత్యం నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నర్సాపురం-దుడ్డుపాలెం జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో అదే ప్రాంతంలో ఇటుకల బట్టీల దరి పెద్ద ఎత్తున మద్యం నిల్వలను కనుగొన్నారు. పొదల్లో 120 కేసుల మద్యం సీసాలతోపాటు మరొక గోనె సంచిలో 73 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 5,833 మద్యం క్వార్టర్ సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యాన్ని గోవాలో తయారు చేసినట్టుగా గుర్తించారు. వీటిపై రాయల్ గ్రీన్ విస్కీగా లేబిల్ ఉంది. స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చోడవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ -4 ఏఎస్ఐ, సీసీ పాల్గొన్నారు.

చందనోత్సవానికి పటిష్ట బందోబస్తు



ఈవో శ్రీనివాసమూర్తితో ఏర్పాట్లపై చర్చిస్తున్న సీపీ రవిశంకర్



బస్సులో వెళ్తున్న సీపీ రవిశంకర్

- ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు
- సీపీ రవిశంకర్

సింహాచలం: చందనోత్సవం రోజు సింహాచలం వచ్చే భక్తులతో పాటు నగర ప్రజలకు ఎలాంటి లేకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు నగర సీపీ ఎ. రవిశంకర్ తెలిపారు. ఈ నెల 10 న చందనోత్సవం సందర్భంగా బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై సీపీ దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి, పోలీసు అధికారులతో మంగళవారం సమీక్షించారు. సింహాచలంలోని పాత గోశాల కూడలి నుంచి చేసిన పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఆర్టీసీ బస్సులో కొండదిగువ నుంచి సింహగిరిపైకి ఘాట్‌రోడ్డులో అధికారులతో కలిసి వెళ్లారు. మార్గమధ్యలో రద్దీ ఏర్పడేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించారు. మలుపులవద్ద ఆగి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. ట్రాఫిక్ రద్దీని నివారించడంతో పాటు ప్రొటోకాల్ వాహనాలను ఘాట్‌రోడ్డులో నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు.

క్యూలైన్ల పరిశీలన

భక్తుల దర్శనాల సమయాలు, ఉచిత మరియు రూ.300, రూ.1000, రూ.1500 టికెట్ల దర్శనాల క్యూలు, పార్కింగ్ ప్రాంతాలతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్టాప్ బోర్డులను సీపీ పరిశీలించారు. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు చేపట్టాల్సిన విధులపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ సీపీ ఫకీరప్ప పాల్గొన్నారు.

కలప పట్టివేత

కొయ్యూరు: బూదరాళ్ల పంచాయతీ నూకరాయితోట వద్ద అటవీ శాఖ అధికారులు మంగళవారం రూ.86 వేల విలువ చేసే రోజ్ ఉడ్ కలపను స్వాధీనం చేసుకున్నారు. మారుమూల ప్రాంతాల్లో నరకించిన కలపను అక్కడ నుంచి వ్యాన్‌లో పాత కృష్ణాదేవిపేట తరలించేందుకు కొందరు ఏర్పాట్లు చేశారు. అయితే సమాచారం తెలుసుకున్న పెదవలస రేంజర్ జగదీష్, ఎఫ్ఎస్‌వో సింహాద్రి, సిబ్బంది దుర్గ ప్రసాద్‌లు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.కలపను డిపోకు తరలించినట్టు వారు తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

మాకవరపాలెం : తాడి చెట్టుపై నుంచి పడి ఒక వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని రాచపల్లి శివారు యరకన్న పాలెం గ్రామానికి చెందిన కొల్లి బాల(35) మంగళవారం తాటి కమ్మలు నరికేందుకు చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తూ జారి కిందపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి భార్య వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామకృష్ణారావు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేశారు. బాల మృతితో కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు.

పిడుగు పాటుకు రెండు ఆవులు మృతి



మృతి చెందిన ఆవు వద్ద కన్నీటి పర్యంతం అవుతున్న రైతు కుటుంబం

రావికమతం : గుడ్డిప గ్రామంలో పిడుగుపాటుకు రెండు పాడి ఆవులు మంగళవారం మృతి చెందాయి. మంగళవారం ఉదయం ఆ గ్రామంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ క్రమంలో పిడుగులు కూడా పడ్డాయి. ఆ గ్రామానికి చెందిన గళ్లా చినబాబు పశువుల పాకపై కూడా పిడుగు పడడంతో పాకలో ఉన్న రెండు పాడి ఆవులూ మృతి చెందాయి. దీంతో ఆ రైతుకు సుమారు రూ.1,50,000 పైగా ఆస్తి నష్టం వాటిల్లింది. జీవనోపాధి నిచ్చే ఆవులు మృతి చెందడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించారు.

బీజేపీ అభ్యర్థులను ఓడించండి

- సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్



ప్రచార ర్యాలీలో పాల్గొన్న బృందాకరత్

అరకులోయ రూరల్: బీజేపీ అభ్యర్థులను ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్ పిలుపునిచ్చారు. మండల కేంద్రం మంగళవారం అరకు పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి అప్పలనరస, అరకు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి శెట్టి గంగాధరస్వామి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ర్యాలీలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇండియా కూటమి అభ్యర్థుల విజయంతోనే గిరిజన హక్కులు చట్టాలను పరిరక్షించు కోగలమన్నారు. రాష్ట్రంలో, దేశంలో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే హింసాకాండ మొదలు అవుతుందన్నారు. సీపీఎం నేతలు లోకనాథం, సురేంద్ర, బాలదేవ్ పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు

గంగవరం: రానున్న ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా మంగళవారం స్థానిక ఎస్సై బి.రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గంగవరం సెంటర్‌లోనూ, నెల్లిపూడి జంక్షన్‌లో వాహనాలను తనిఖీ చేశారు. ఏఎస్ఐలు రెడ్డి, రజాక్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఘనంగా పైడితల్లి అమ్మవారి పండగ

మునగపాక: మండలంలోని ఒంపోలులో మంగళవారం పైడితల్లి అమ్మవారి పండగ ఘనంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారిని దర్శనానికి భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు తగు చర్యలు తీసుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

కూల్..కూల్

మునగపాక: మండల వ్యాప్తంగా వాతావరణం చల్లబడింది. సోమవారం రాత్రి, మంగళవారం ఉదయం వర్షం కురిసింది. దీంతో ప్రజలు సేదతీరారు. గత కొద్ది రోజులుగా ఎండవేడిమితో సతమతమైన ప్రజలు వర్షం పడి వాతావరణం చల్లబడడంతో ఊపిరి పీల్చుకున్నారు.

కశింకోటలో..

కశింకోట: మండల కేంద్రం కశింకోటలో మంగళవారం ఒక మోస్తరు వర్షం కురిసింది.దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. వేసవి తాపంతో సతమతమవుతున్న ప్రజలు ఉపశమనం పొందారు. ఈ వర్షం చెరకు తోటలకు బాగా ఉపకరిస్తుందని రైతులు తెలిపారు. వర్షంతోపాటు వీచిన గాలులకు మామిడి కాయలు రాలిపోయి నష్టం ఏర్పడిందని మామిడి రైతులు వాపోయారు.

18న గ్రీన్‌క్లబ్ దశాబ్ది వేడుకలు

అనకాపల్లి: స్థానిక గాంధీనగరం లయన్స్‌క్లబ్ హాల్లో ఈనెల 18వ తేదీ సాయంత్రం 5 గంటలకు గ్రీన్‌క్లబ్ అనకాపల్లి దశాబ్ది వేడుకల్లో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు క్లబ్ వ్యవస్థాపకులు కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పిచ్చుకల సంతతి పరిరక్షణలో భాగంగా ధాన్యపు కుంచెల తయారీపై శిక్షణ కార్యక్రమం, క్లబ్‌లో 75 వసంతాలు నిండిన పర్యావరణ హితులు, సమాజ చైతన్య వారధులకు వజ్రోత్సవ ఆత్మీయ సత్కారం, ఆటల పోటీలు, వివిధ రకాలైన పర్యావరణ హిత స్టాళ్ల ప్రదర్శన తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

గంధం అమావాస్య జాతరకు ఏర్పాట్లు

ఎస్.రాయవరం: కొరుప్రోలు,ఎస్.రాయవరం గ్రామాల్లో గంధం అమావాస్య జాతరకు భారీ ఏర్పాట్లు చేశారు. నూకాంబిక అమ్మవారి ఆలయం వద్ద భారీ విద్యుత్ సెట్టింగ్‌లు ఏర్పాటు చేసి అందంగా ముస్తాబు చేశారు. ఎన్నికల కోడ్ ఉండడం వల్ల సాంస్కృతిక కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వలేదు. బుధవారం ఉదయం అమ్మవారినిదర్శించుకునేందుకు ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకోనున్నారు. కొరుప్రోలులో మంగళవారం అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు.

అనకాపల్లి సినిమాలు

ప్రసన్న వదనం	:రాజా
శబరి	:సత్యనారాయణస్క్రీన్-1
మంజుమ్మల్ బోయ్స్	:సత్యనారాయణస్క్రీన్-2
బాక్	:షిర్డిసాయి
ఆ ఒక్కటీ అడక్కు	:షిర్డిసాయి
రత్నం	:వెంకటేశ్వర
ఫ్యామిలీ స్టార్	:శ్రీసత్య
డీజే టిల్లు-2	:రామచంద్ర

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు మంగళవారం 960 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్ రకం	-	-
మొదటి రకం	4,250	4,800
రెండో రకం	3,900	4,360
మూడో రకం	3,240	3,800

రక్త నిల్వలు

అనకాపల్లి: ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 42 యూనిట్ల శుద్ధిచేసిన రక్తం నిల్వ ఉంది. ఎ పాజిటివ్-3 యూనిట్లు, బి పాజిటివ్-21 యూనిట్లు, ఒ పాజిటివ్-15 యూనిట్లు, ఏబీ పాజిటివ్-3 యూనిట్లు శుద్ధిచేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు టెక్నీషియన్ యు.లోకేష్(ఫోన్ నంబర్.9703619706)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా మంగళవారం 326 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 293 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ(ఫోన్ నంబర్ 08924223595)ని సంప్రదించవచ్చు.

డెవలప్‌మెంట్ వాచ్



రాంబిల్లిలో రైతు భరోసా కేంద్రం



యలమంచిలిలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్ భవనం

అన్నదాతకు భరోసా

ఆరుగాలం శ్రమించే అన్నదాతలకు నేనున్నానంటూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి కొండంత భరోసా కల్పించారు. సాగులో కీలకమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులన్నీ ఒకేచోట లభించేలా ప్రతి గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రాలు నిర్మించారు. రైతులు పండించిన పంటలనూ ఈ కేంద్రాల ద్వారానే కొనుగోలు చేస్తూ దళారీల ప్రమేయం లేకుండా గిట్టుబాటు ధర కల్పిస్తున్నారు. యలమంచిలి నియోజకవర్గంలోని యలమంచిలి, రాంబిల్లి, అచ్యుతాపురం, మునగపాక మండలాల్లో రూ.15.60 కోట్లతో 78 ఆర్బీకేలను మంజూరు చేశారు. వీటిలో ఇప్పటికే చాలా భవనాలు పూర్తయ్యాయి. మిగిలిన భవనాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. నియోజకవర్గ కేంద్రం యలమంచిలిలో రూ.80 లక్షలతో అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. దీని కోసం ఆకర్షణీయమైన భవనాన్ని నిర్మించారు. – రాంబిల్లి



యలమంచిలి మండలం షేకిల్లపాలెంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం



అచ్యుతాపురం మండలం మల్లవరంలోని రైతు భరోసా కేంద్రం భవనం



మునగపాక మండలం ఒంపోలులో నిర్మించిన రైతు భరోసా కేంద్రం

టీడీపీది బూటకపు మేనిఫెస్టో



అభ్యర్థి మలసాల భరత్ కుమార్‌కు హారతి ఇస్తున్న మహిళ



గోపాలపురంలో ప్రచారం నిర్వహిస్తున్న మలసాల భరత్‌కుమార్

అనకాపల్లి: టీడీపీది బూటకపు మేనిఫెస్టో అని, రాష్ట్రప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ అన్నారు. స్థానిక 84వ వార్డు గాంధీబొమ్మజంక్షన్ వద్ద మంగళవారం ప్రచారం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు ఆయనకు హారతులు ఇచ్చి దీవించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, 84వవార్డు ఇన్‌చార్జి కోరుకొండ రాఘవ, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, మాజీ కౌన్సిలర్ గాడి సుజాత, పార్టీ నాయకులు ఏడువాకల నారాయణ రావు, ఎస్.క్రాంతికుమార్, పి.వెంకట్‌రాజు, గ్రంధి రాజేష్, నక్కా నరేష్, కొణతాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

- అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమం పథకాలను సమపాళ్లలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించారని, మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుని మరిన్ని సంక్షేమ పథకాలను అందుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ అన్నారు. మండలంలో గోపాలపురం, సీహెచ్‌ఎస్.అగ్రహారం, మార్టూరు గ్రామాల్లో మంగళవారంరాత్రి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు, ఏపీఐడబ్ల్యూఏ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, గ్రామ సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మేలు చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



యలమంచిలి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న బూడి ముత్యాలనాయుడు, రమణమూర్తిరాజు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

- టీడీపీ మాయలో పడితే కష్టాలే
- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ముత్యాలనాయుడు, రమణమూర్తి రాజు
- యలమంచిలిలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ

యలమంచిలి రూరల్: అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి మేలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ, యలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థులు ఉప్పలపాటి వెంకట రమణమూర్తి రాజు, బూడి ముత్యాలనాయుడు కోరారు. మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి వరకూ యలమంచిలి పట్టణంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ, రోడ్‌షోలో పాల్గొన్న వారిద్దరూ పలు జంక్షన్లు,ముఖ్య వీధుల్లో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. మేనిఫెస్టోను చెత్త బుట్టలో వేసి ప్రజలను మోసం చేసిన చంద్రబాబును నమ్మి మోసపోవద్దన్నారు. టీడీపీ,బీజేపీ, జనసేన పార్టీలు మాయా కూటమిగా ఏర్పడ్డాయని, వాటిని ప్రజలెవరూ నమ్మడంలేదన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి తమను గెలిపించాలని ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి రమణమూర్తి రాజుకోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు రొంగలి జగన్నాథం,డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ, యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి,ఎంపీపీ బోదెపు గోవింద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్యదొర,మున్సిపల్ వైస్ చైర్మన్లు అర్రెపు సత్య గుప్తా,బెజవాడ నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, కర్రి శివ, కస్పా రవికుమార్, మున్సిపాలిటీ పరిధి వార్డు కౌన్సిలర్లు,ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలోచించి ఓటు వేయాలి

ఆచరణ సాధ్యంకాని హామీలు,కల్లబొల్లి మాటలతో ఓట్లు అడుగుతున్న ప్రతిపక్షపార్టీల నాయకులను నమ్మితే ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆగిపోతాయని ఎమ్మెల్యే రమణమూర్తి రాజు అన్నారు. మంగళవారం రాత్రి యలమంచిలి పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇప్పుడిస్తున్న వైఎస్సార్ పింఛన్ కానుక రూ.3,000 కూడా ఇవ్వకుండా ఆపేస్తారని, భారీగా లబ్ధిదారుల సంఖ్యను తగ్గించి పేదల పొట్ట కొడతారని ఆయన చెప్పారు. ఎలాగైనా అధికారంలోకి రావాలన్న ఏకైక లక్ష్యంతో చంద్రబాబునాయుడు అలవికాని హామీలు గుప్పిస్తున్నారని చెప్పారు. 2014లో 600 పైగా హామీలిచ్చి ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చి వాటిని విస్మరించారన్నారు. మేనిఫెస్టోను టీడీపీ అధికారిక వెబ్‌సైట్ నుంచి తొలగించారన్నారు. ఇప్పుడు కూడా అదే జరుగుతుందన్నారు.మరోసారి మహిళలు టీడీపీ, జనసేన,బీజేపీలను నమ్మే పరిస్థితి లేదన్నారు. వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలతో పేదలను ఆదుకున్నారన్నారు.మహిళలంతా జగనన్నకే మద్దతునిస్తున్నారన్నది తమకు ప్రచారం సమయంలో అర్థమతోందన్నారు.సంక్షేమ పాలనకు మరోసారి పట్టం కట్టాలని ఓటర్లను కోరారు.

జగనన్నకు అండగా నిలవాలి



కొత్తపట్నంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న రమణమూర్తి రాజు



పార్టీలో చేరిన శ్రీను తదితరులతో ఎమ్మెల్యే రమణమూర్తి రాజు

- ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు

రాంబిల్లి: అవినీతి, అక్రమాలకు తావులేకుండా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించిన వైఎస్సార్‌సీపీని భారీ మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యు.వి. రమణమూర్తిరాజు(కన్నబాబు)కోరారు. మంగళవారం ఆయన కొత్తపట్నం, వాడనర్సాపురం, కొత్తపేట, కొప్పుగొండుపాలెం, చినకలవలాపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి, సంక్షేమ ఫలాలను అందించిన జననేత జగనన్నకు అండగా నిలవాలన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మవద్దని చెప్పారు. నేవీ నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ అందజేశామన్నారు. జడ్.చింతువ గ్రామానికి చెందిన టీడీపీ బూత్ ఇన్‌చార్జ్ మైలపల్లి శ్రీనుతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కన్నబాబు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం, ఎంపీపీ జి.శిరిషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, పార్టీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి...

అచ్యుతాపురం: మండలంలోని పూడిమడక శివారు కడపాలెంకు చెందిన పలువురు టీడీపీ నేతలు మంగళవారం వైఎస్సార్ సీపీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే రమణమూర్తి రాజు, పార్టీ అసెంబ్లీ పరిశీలకులు రొంగళి జగన్నాథం పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. మేరుగు దేముడు, మేరుగు మహాలక్ష్మి, మేరుగు రాజబాబు, మేరుగు దానయ్య, మేరుగు వసంతరావు, మేరుగు అప్పల నాయుడు, మేరుగు చిన దానయ్య, మేరుగు నూక రాజు, మధు, సత్తిబాబు, బాబు నాయుడు తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు.



ఎమ్మెల్యే రమణమూర్తి రాజు, నియోజక వర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు రొంగళి జగన్నాథం సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరిన టీడీపీ నేతలు

చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మొద్దు



మూలపేటలో మాట్లాడుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ



మూలపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెల్లయ్యనాయుడు



ఉమ్మలాడ జగనన్న కాలనీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



కశింకోట పూసర్లవీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మళ్ల బుల్లిబాబు



తాళ్లపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న లగిశెట్టి గణేష్



82వ వార్డు న్యూకాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మందపాటి సునీత, జానకీరామరాజు

మునగపాక: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన మండలంలోని గంగాదేవిపేట,చెర్లోపాలెం,మడకపాలెం,నరేంద్రపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే మేలు జరుగుతుందన్నారు. చంద్రబాబు అండ్‌కో మోసపూరిత హామీలను నమ్మవద్దని కోరారు. అనకాపల్లి ఎంపీ,యలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, యు.వి. రమణమూర్తిరాజులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు,జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ,వైస్ ఎంపీపీ బోజా లక్ష్మి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు బీశెట్టి గంగప్పలనాయుడు, జాజుల వెంకటరమణ,మూలపేట ఉప సర్పంచ్ మొల్లేటి దేవీచంద్ర,పార్టీ నేతలు కె.వి.ఎ. నరసింహనాయుడు, పల్లా రాజు తదితరులు పాల్గొన్నారు. మూలపేటలో మార్కెట్‌కమిటీ డైరెక్టర్ బొడ్డేడ చెల్లయ్యనాయుడు సోమవారం రాత్రి ఇంటింటా ప్రచారం నిర్వహించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి మద్దతు అందించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం నాయకుడు బొడ్డేడ లిల్లీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ రుణం తీర్చుకుంటాం

తమ సొంతింటి కల నెరవేర్చిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రుణం తీర్చుకుంటామని, ఈసారి కూడా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓట్లు వేస్తామని మండలంలోని ఉమ్మలాడ జగనన్న కాలనీ వాసులు తెలిపారు. ఉమ్మలాడలో సోమవారం రాత్రి వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

దీనిలో భాగంగా ఇటీవల నూతనంగా ఏర్పాటైన జగనన్న కాలనీలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకుంటామని ముక్తకంఠంతో చెప్పారు. ఈ మేరకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు సూరిశెట్టి రామకృష్ణ,సూరిశెట్టి శ్రీనివాసరావు, మందా రాము తదితరులు పాల్గొన్నారు

కశింకోట: వైఎస్సార్‌సీపీ విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు మంగళవారం గడప గడపలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక సంతబయల, పూసర్లవీధి, శిలపరశెట్టివారివీధి, గోలివీధి ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి పార్టీ లోక్‌సభ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమారును గెలిపించాలని ఆయన కోరారు. తాళ్లపాలెం పార్టీ జిల్లా యువజన విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి లగిశెట్టి గణేష్ ఆధ్వర్యంలో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

82వ వార్డులో...

అనకాపల్లి: స్థానిక 82వ వార్డులోని న్యూకాలనీలో కార్పొరేటర్ మందపాటి సునీత, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు జానకీరామరాజు గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యదర్శి కుండల రామకృష్ణ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన తాకాశివీధి నూకాంబిక నెల పండగ



తాకాశివీధిలో నూకాంబిక అమ్మవారి



ఆలయం వద్ద నిర్వహించిన అన్నసమారాధన

అనకాపల్లి: స్థానిక తాకాశివీధి నూకాంబిక అమ్మవారి నెలపండగ మంగళవారంతో ముగిసింది. ఆలయ అర్చకులు తెల్లవారుజాము నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్ని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద మధ్యాహ్నం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ తాకాశి రాజేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు తాకాశి కన్నబాబు, చందు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

కశింకోట: గంధం అమావాస్యను పురస్కరించుకుని స్థానిక నూకాంబిక అమ్మ వారి ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు.

చుట్టు పక్కల ప్రాంతాల నుంచి కుటుంబ సభ్యులతో తరలి వచ్చి అమ్మ వారిని దర్శించుకుని, తల నీలాలు, చీరలు, రవికెలు, అరటి గెలలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అమ్మ వారిని ఆభరణాలతో అలంకరించి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త వేగి శివ గణేష్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం కూడా గంధ అమావాస్య ఉండడంతో దర్శనానికి రానున్న భక్తుల కోసం అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు చేశామని గణేష్ తెలిపారు.



కశింకోటలో నూకాంబిక అమ్మ వారికి పూజలు నిర్వహిస్తున్న వ్యవస్థాపక ధర్మకర్త వేగి శివగణేష్

పోరాట స్ఫూర్తి అల్లూరి

కోటవురట్ల: విప్లవ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజును స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని జైభారత్ నాయకులు గుడాల వెంకటరమణ, మైలపల్లి త్రిమూర్తులు అన్నారు. జల్లూరులో అల్లూరి సంస్థ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి నేటి తరం యువత అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ గోపీనాథ్, సభ్యులు అచ్చిరాజు, పారుపల్లి వెంకట బాల, పి.నాగేష్, శ్రావణి పాల్గొన్నారు.

తామరంలో..

మాకవరపాలెం: అల్లూరి వర్ధంతిని మండలంలోని తామరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ గ్రామంలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి తూర్పుకాపు సంఘ మండల అధ్యక్షుడు గొంతిన హరిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ద్వారపురెడ్డి అయ్యన్న, ఉప సర్పంచ్ ప్రసాద్, స్థానికులు పాల్గొన్నారు.

పాడేరు.. ప్రగతి జోరు

ఒక పక్క కాఫీ ఘుమఘుమలు.. మరోపక్క జలపాతాల హోరు.. నింగినేలా కలిసేలా ప్రకృతి అందాలు.. ఇలా ఎన్నో ప్రత్యేకతలకు నిలయం పాడేరు నియోజకవర్గం. జిల్లాల పునర్విభజనలో గిరిజన ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటుచేసిన ప్రభుత్వం పాడేరును జిల్లా కేంద్రం చేయడంతో పాటు జాతీయ రహదారి నిర్మాణంతో ఒక్కసారిగా రూపురేఖలు మారిపోయాయి. గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన పాడేరు నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ నేతలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఇవన్నీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి దోహదపడనున్నాయి.



పాడేరులో నిర్మాణ దశలో వైద్య కళాశాల

పాడేరు: గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన మన్యంలో ప్రగతిపూలు వికసిస్తున్నాయి.అన్ని రంగాల్లో నిరాదరణకు గురై వెనుకబడిన ఈ ప్రాంతానికి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడంతో మహర్దశ పట్టింది. జిల్లా కేంద్రం కావడంతో ఊహించని విధంగా పాడేరు దినదినాభివృద్ధి చెందుతోంది.

51,132 మందికి 1,07,039 ఎకరాలు

తరతరాలుగా కొండనే నమ్ముకుని దాన్ని ఆధారంగా చేసుకుని జీవిస్తున్న ఆదివాసీ గిరిజనులకు ఆ భూమిపై హక్కు కల్పించేందుకు గత పాలకులు నిర్లక్ష్యం వహించారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాం 2009లో ఏజెన్సీలో సుమారు 50వేల మందికి ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలు అందజేశారు. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కొండపోడు చేస్తున్న గిరిజనులందరికీ ఆర్వోఎఫ్‌ఆర్ పట్టాలు మంజూరు చేసింది. ఒకొక్క గిరిజన కుటుంబానికి రెండు ఎకరాలకు తగ్గకుండా భూమిని కేటాయించింది. ఇప్పటి వరకు పాడేరు నియోజకవర్గంలో 51,132 మందికి 1,07,039 ఎకరాలకు ఆర్వోఎఫ్‌ఆర్ పట్టాలు అందజేసింది. వీరికి రైతు భరోసా పథకం వర్తింపజేసి ఒక్కో పట్టాదారుడికి ఏడాదికి రూ.13,500 పెట్టుబడి సాయం అందజేస్తోంది.


పాడేరులో జిల్లా సర్వజన జనరల్ ఆస్పత్రి

జాతీయ రహదారి నిర్మాణంతో..

జిల్లాలో జాతీయ రహదారి నిర్మాణాలు జోరందుకున్నాయి. రంపచోడవవరం ప్రాంతంలోని పోలవరం జంక్షన్ నుంచి పాడేరు, అరకులోయ నియోజకవర్గాల మీదుగా విజయనగరం జిల్లా బొడ్డవర జంక్షన్ వరకు ఎన్‌హెచ్516ఈ పేరుతో 257 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం జరుగుతోంది. ఇందుకు రూ.2,110 కోట్లు కేటాయింపు జరిగింది. ఇప్పటి వరకు పాడేరు నుంచి అరకులోయ వరకు 42 కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తయింది.

రూ.400 కోట్లతో 2061 సెల్‌టవర్ల నిర్మాణాలు

జిల్లా వ్యాప్తంగా సమాచార వ్యవస్థను మెరుగుపరిచే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.400కోట్లతో 2061 సెల్‌టవర్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే 378 సెల్‌టవర్లను సీఎం ప్రారంభించడంతో 1100 గ్రామాలకు 4జీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. మిగిలిన సెల్‌టవర్ల నిర్మాణం కూడా మరికొద్ది నెలల్లోనే పూర్తికానుంది.


చెరువులవేనంలో నిర్మించిన వ్యూ పాయింట్

డోలీమోత లేని ప్రాంతాలుగా..

మిషన్ కనెక్ట్ పాడేరు పేరుతో ఏజెన్సీలో డోలి మోతలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 166 చోట్ల 407 కిలోమీటర్ల పొడవునా రోడ్ల నిర్మాణం చేపట్టారు. వీటిలో ఇప్పటికే సగానికి పైగా రహదారులు పూర్తయి అందుబాటులోకి రాగ మిగిలిన రహదారుల నిర్మాణాలు చివరి దశలో ఉన్నాయి. నియోజకవర్గంలోని 258 గ్రామాలకు రోడ్డు, రవాణా సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.

కాఫీ సాగుకు ప్రోత్సాహం

గిరిజనుల ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న కాఫీని వాణిజ్య పంటగా గుర్తించి వాటి సాగును ప్రోత్సహిస్తోంది. గిరిజనులు సాగు చేస్తున్న కాఫీ గింజలను ఐటీడీఏ, జీసీసీల ద్వారా కొనుగోలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంది. కొయ్యూరు మండలం డౌనూరులో రూ.4కోట్లతో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పుతున్నారు. చింతపల్లి, జీకే వీధి, జి. మాడుగుల మండల కేంద్రాల్లో సుమారు రూ.200 కోట్లతో కాఫీ పల్పింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నారు.

సరస్వతీ నిలయాలకు మహర్దశ

జిల్లాలో తొలివిడతలో 1100 పాఠశాలలు రెండో విడతలో సుమారు 900 పాఠశాలలలను నాడు–నేడు పథకంలో అభివృద్ధి చేశారు. దీంతో కార్పొరేట్‌ను తలపించేలా సౌకర్యాలు సమకూరాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను నెలకొల్పడంతో గిరిజనులకు కార్పొరేట్ విద్య చేరువైంది.

- పాడేరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 99 గ్రామ సచివాలయాలకు గాను సుమారు 60 గ్రామ సచివాలయ భవనాలు, మరో 40 రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణం పూర్తయ్యాయి.
- నియోజకవర్గంలోని మండల కేంద్రం చింతపల్లిలో సుమారు రూ.80లక్షలతో వైఎస్సార్ అగ్రీ టెస్టింగ్ ల్యాబ్‌ను నిర్మించారు.


చింతపల్లిలో నిర్మించిన ఏకలవ్య పాఠశాల భవనం

- నియోజకవర్గంలోని 99 గ్రామ సచివాలయాల పరిధిలో స్థానిక ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వంనిర్వహించారు. ఒక్కో గ్రామ సచివాలయానికి రూ.40లక్షల చొప్పున మొత్తం 99 గ్రామ సచివాలయాల్లో రూ.39.60 కోట్లతో తాగునీటి సౌకర్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలో ఐదు మండలాల్లో రూ.5 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. గతంలో మన్యం పేరు చెబితే విష జ్వరాల బెడద గుర్తుకు వచ్చేది. గిరిజనులు జ్వరాలు, ఇతర రోగాల బారిన పడి ప్రాణాలు కోల్పోయేవారు. గిరిజనులకు అత్యవసర వైద్యం కావాలంటే సుదూర ప్రాంతమైన విశాఖపట్నం వెళ్లాల్సి వచ్చేది. రహదారులు సక్రమంగా లేకపోవడం, అనారోగ్యానికి గురైతే డోలి మోతలు ద్వారా ఆస్పత్రులకు తరలించడం వంటి సంఘటనలు కోకొల్లలుగా ఉండేవి.

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి నెల నుంచే గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం జిల్లా కేంద్రమైన పాడేరులో రూ.500కోట్లతో వైద్య కళాశాలను ఏర్పాటుచేసింది. దీనికి అనుబంధంగా జిల్లా ఆస్పత్రిని అభివృద్ధి చేసింది.
- పాడేరు జిల్లా ఆస్పత్రిని అత్యాధునిక వైద్య సదుపాయాలతో అభివృద్ధి చేశారు. వంద పడకల నుంచి 500 పడకలకు స్థాయి పెంచారు. కార్పొరేట్ స్థాయికి మించి సదుపాయాలు కల్పించారు. అన్ని రకాల వైద్య నిపుణులతో సిబ్బంది పోస్టులను భర్తీ చేశారు. ఇక్కడ అన్ని రకాల శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి.గతంలో రోజుకు వంద మందికి లోపే పరిమితమైన ఓపీ ఇప్పుడు అమాంతంగా రోజుకు 250 వరకు పెరిగింది. జిల్లా ఆస్పత్రిలో మెరుగైన వైద్య చికిత్సలు అందుతుండంతో ఒడిశా ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తున్నారు.
- చింతపల్లిలో 25 పడకల సీహెచ్‌సీని వంద పడకలకు రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. అందుకు తగ్గట్టుగా రూ.22 కోట్లతో అదనపు భవనాలను నిర్మిస్తోంది. ప్రస్తుతం పనులు చురుగ్గా జరుగుతున్నాయి.
- ఐదు మండలాల్లో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నాడు–నేడు పథకంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసింది. బర్త్ వెయిటింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసింది. ప్రసవం అయ్యేందుకు సిద్ధంగా ఉన్న గర్భిణులను ముందుగానే గుర్తించి వీటిలో చేర్పిస్తున్నారు. ఫలితంగా మాతా శిశు మరణాలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. వీటితోపాటు ఆయుష్మాన్ భారత్‌లో వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను నిర్మించి సేవలు అందిస్తున్నారు.


మావోయిస్టు ప్రభావిత కిల్లంకోట మార్గంలో నిర్మిస్తున్న భారీ వంతెన

బాక్సైట్ జీవో రద్దుతో గిరిజనుల గుండెల్లో సుస్థిర స్థానం

గత టీడీపీ ప్రభుత్వ హయాంలోని 2014, ఆగస్టు 9వ తేదీన చంద్రబాబు గిరిజన ప్రాంతంలో బాక్సైట్ తవ్వకాలకు సంబంధించి జీవో నంబరు 97ను విడుదల చేశారు. దీంతో ఈ అంశం గిరిజనులకు కంటి మీద కునుకు లేకుండా చేసింది. ఆనాడు ప్రతిపక్ష హోదాలో ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనుల పక్షాన నిలిచారు. పాడేరు నియోజకవర్గంలోని చింతపల్లిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి గిరిజనులకు అండగా నిలబడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బాక్సైట్ జీవో రద్దు చేస్తామని ప్రకటించి గిరిజనులకు బాసటగా నిలిచారు. 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీ మేరకు బాక్సైట్ తవ్వకాల జీవోను రద్దు చేశారు. తాము అధికారంలో ఉన్నంత కాలం బాక్సైట్ తవ్వకాల జోలికి పోమని హామీ ఇచ్చి వారి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు.

టీడీపీ హామీలు బుట్టదాఖలు

నియోజకవర్గ ప్రజలకు టీడీపీ ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు బుట్టదాఖలు అయ్యాయి. వీటిలో కొన్ని..

- పోడు సాగు చేస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికి ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలు ఇస్తామని ప్రకటించినప్పటికీ ఐదేళ్ల కాలంలో ఏ ఒక్క గిరిజనుడికి కనీసం ఎకరా భూమికి కూడా పట్టా ఇవ్వలేదు.
- కిల్లంకోట వెళ్లే మార్గంలోని హై లెవెల్ వంతెన, పక్కా రోడ్డు నిర్మించి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించారు.
- ఏజెన్సీలో గిరిజనులు సాగు చేస్తున్న వ్యవసాయ ఉత్పత్తులకు, సేకరిస్తున్న అటవీ ఉత్పత్తుల నిల్వ చేసేందుకు నియోజకవర్గంలో కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేస్తామన్న హామీ కార్యరూపం దాల్చలేదు. మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీని పట్టించుకోలేదు.
- అంతర్రాష్ట్ర రహదారి అభివృద్ధిని విస్మరించారు. గూడెంకొత్తవీధి నుంచి సీలేరు వెళ్లే ప్రధాన రహదారిని అభివృద్ధి హామీ ఇచ్చినా కార్యరూపం దాల్చలేదు.
- ప్రధానంగా గిరిజన గ్రామాలకు రహదారులు, రవాణ సౌకర్యం కల్పించలేదు. తాగునీటి సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారు.
- పాడేరు కేంద్రంగా గిరిజన బీఈడీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామన్న హామీని విస్మరించారు.


లంబసింగిలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం


చింతపల్లిలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్

ఐదేళ్లలో ఎంతో చేశాం



గిరిజన సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న తమ ప్రభుత్వం ఊహించని స్థాయిలో ఎంతో అభివృద్ధి చేసింది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గిరిజన సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిచ్చి ప్రత్యేక నిధులు కేటాయించారు. జీవన్మరణ సమస్యగా ఉన్న బాక్సైట్ జీవో 97ను రద్దు, గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల ఏర్పాటు, సుమారు 1.52 లక్షల ఎకరాల పోడు భూములకు హక్కు పత్రాలు మంజూరు చేసి జగనన్న గిరిజనుల గుండెల్లో నిలిచిపోయారు. గిరిజనుల తరఫున ఎన్నడూ ఆయనకు ఎన్నడూ రుణపడి ఉంటాం.

– కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యే, పాడేరు

గిరిజనుల వెన్నంటి ఉన్నా



ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడి హోదాలో గిరిజనుల వెన్నంటి ఉన్నా. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి ప్రభుత్వ పరంగా తమవంతు కృషి చేశా. ప్రతిపక్ష పార్టీలు ఎన్నడూ గిరిజన గ్రామాల గడపలు తొక్కలేదు. వారికి గిరిజనుల సమస్యలు తెలియదు. గిరిజనులతో మమేకమైన తమ పార్టీకి మాత్రమే వారిని ఓటు అడిగే హక్కు ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో గిరిజనుల ఆర్థిక పరిస్థితి పూర్తిగా మెరుగుపడింది. ఇవన్నీ పాడేరు అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా గుమ్మా తనూజా రాణి విజయానికి దోహదపడతాయి.

– మత్స్యరాస విశ్వేశ్వరరాజు, పాడేరు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి

నవరత్నాలతో ఆర్థికాభివృద్ధి

రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పథకాలు అందించడంతో గిరిజనుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది. ప్రధానంగా సామాజిక పింఛన్లు, వైఎస్సార్ రైతు భరోసా, అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ రుణాలు, విద్యా దీవెన, వసతి దీవెన, వ్యవసాయ ఇన్సూరెన్సు, ఇన్‌పుట్ సబ్సిడీడీ, గిరి కల్యాణ మస్తు, వైఎస్సార్ ఆరోగ్య శ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, జగనన్న గృహాలు, వైఎస్సార్ బీమా, వాహనమిత్ర, చేదోడు, ఇళ్ల పట్టాలు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ తదితర పథకాల ద్వారా గిరిజనులు ఎంతో లబ్ధి పొందారు. ఈ పథకాలన్ని ఎంతో పారదర్శకంగా గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా వలంటీర్లు ఇళ్ల వద్దకు వెళ్లి అందించారు.

అభివృద్ధి దిశగా..

కొయ్యూరు: మండలంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.30 కోట్లతో ఏడు బీటీ రోడ్లతో పాటు గొట్టుపాడు, గింజర్తి వద్ద వంతెనల నిర్మాణం చేపట్టారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా రూ.16కోట్లతో 22 రహదారులను నిర్మించారు. జల్‌జీవన్ మిషన్ పథకంలో 200 గ్రామాల్లో రూ.12కోట్లతో పదివేల ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటుచేశారు.

చింతపల్లి: మండలంలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.5.45 కోట్లతో 16 రహదారుల నిర్మాణం చేపట్టారు.ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ద్వారా రూ.7.6కోట్లతో 14రోడ్ల నిర్మాణం చేపట్టారు. రూ.2.9కోట్ల గడపగడపకు మన ప్రభుత్వ నిధులతో 15 గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు.

జి.మాడుగుల: మండలంలో మండలం 600 ప్రాంతాలకు జల్‌జీవన్ మిషన్ కింద రూ.34 కోట్లతో ఇంటింటా కుళాయిలు ఏర్పాటు చేస్తున్నారు.

మీకు తెలుసా

నిబంధనలు ఉల్లంఘిస్తే.. ఓటు వేయకుండా చర్యలు



యలమంచిలి రూరల్ : పోలింగ్ రోజు బూత్‌కు వచ్చిన ఓటరు గోప్యతను పాటించకుండా ఓటును బహిర్గతం చేయడానికి ప్రయత్నిస్తే నిబంధనలు ఉల్లంఘించినట్టుగా అధికారులు భావిస్తారు. అలాంటి సందర్భాల్లో సదరు వ్యక్తిని ఓటు వేయడానికి అనుమతించరు. అలాగే గుడ్డివారై ఉండి, గుర్తులను తెలుసుకోలేని పరిస్థితి ఉంటే, సదరు ఓటు వేసే అంధత్వ వ్యక్తితో పాటు ఓ వ్యక్తిని పోలింగ్ బూత్‌లోకి అధికారులు అనుమతిస్తారు. అంధత్వ వ్యక్తికి సహాయంగా వెళ్లే వ్యక్తికి 18 ఏళ్లు నిండి, ఏదైనా గుర్తింపు కార్డు తీసుకువస్తేనే పోలింగ్ కేంద్రంలోకి అనుమతిస్తారు. అలాగే ఒక వ్యక్తి ఓటు వేయడానికి వచ్చినపుడు అతడి ఓటును అప్పటికే ఎవరైనా వేస్తే, టెండర్ ఓటుగా పరిగణించి, పోలింగ్ అధికారుల వద్ద ఉండే బ్యాలెట్ పేపర్‌లో ఒక పేపర్ ఇస్తారు. దానిపై పాత పద్ధతిలో ఓటు వేయవచ్చు. ఎవరైనా ఓటు వేయడానికి వచ్చినపుడు బోగస్ ఓటు అని, తక్కువ వయసు అని పోలింగ్ ఏజెంట్లు ఛాలెంజ్ చేస్తే, పోలింగ్ అధికారి ఏజెంట్ నుంచి వివరాలు సేకరిస్తారు. ప్రాథమిక విచారణ జరిపి, ఆరోపణలు నిజమైతే సదరు ఓటర్‌ను పోలీస్ సిబ్బందికి అప్పగిస్తారు. ఒక ఓటర్ తాను నచ్చిన వ్యక్తికి ఓటు వేస్తే, అది వేరే పార్టీకి పడినట్లు ఆరోపణలు చేస్తే, అధికారులు టెస్ట్ ఓటుకు అనుమతిస్తారు. అయితే ఆరోపణ రుజువు కాకుంటే చర్యలు తీసుకుంటామని కూడా సదరు ఓటర్‌ను ముందే హెచ్చరిస్తారు.

అతి పురాతన డివిజన్.. గత చరిత్రకు సాక్ష్యం!



దేశ స్వాతంత్ర్యోద్యమ స్మృతి చిహ్నాలకు నెలవు.. కళాకారులకు పుట్టినిల్లు.. ధారమట్టం, సరుగుడు జలపాతాల సోయగం.. తాండవ జలాశయం పరవళ్లు.. కమ్మని రుచి పంచే కాఫీ క్యూరింగ్ కేంద్రం.. యువ ఐఏఎస్, ఐపీఎస్‌లు తొలి పోస్టింగ్ కోరుకునే ప్రాంతం.. ఇదీ నర్సీపట్నం ముఖచిత్రం. అతిపురాతన డివిజన్‌గా ప్రసిద్ధి గాంచిన ఈ ప్రాంతంలో గత చరిత్రకు సాక్ష్యాలెన్నో అడుగడుగునా సాక్షాత్కరిస్తాయి.



తాండవ రిజర్వాయరు

- చెక్కు చెదరని స్వాతంత్ర్యోద్యమ స్మృతి చిహ్నాలు
- సస్యశ్యామలం చేస్తున్న తాండవ
- ఉభయ రాష్ట్రాల్లో ఏకైక కాఫీ క్యూరింగ్ కేంద్రం
- ధారమట్టం, సరుగుడు జలపాతాల సోయగం
- సినీ రంగ కళాకారులకు పుట్టినిల్లు
- ఆధ్యాత్మిక కేంద్రాలకు నెలవు
- నర్సీపట్నానికి ఎనలేని ఖ్యాతి సొంతం

నర్సీపట్నం నియోజకవర్గం ఓటర్లు

మొత్తం ఓటర్లు	:	2,12,046
పురుషులు	:	1,02,747
మహిళలు	:	1,09,295
థర్డ్ జెండర్	:	4

నర్సీపట్నం: దేశ స్వాతంత్ర్యోద్యమ స్మృతి చిహ్నాలతో అలరారే నర్సీపట్నం అలనాటి బ్రిటిష్ పాలన వైభోగాన్ని గుర్తుకు తెస్తోంది. ఇక్కడ పెద్ద చెరువు వద్ద రజక మహిళ నర్సమ్మ నివాసం ఉండేది. అప్పట్లో బ్రిటిష్ వారికి చేసిన సేవకు ప్రతీకగా ఆమె పేరు నర్సీపట్నానికి నామకరణం చేసినట్టు ప్రతీతి. ఈ పట్టణంలో 1923లో నిర్మించిన ఏఎస్పీ, సబ్ కలెక్టర్, తహసీల్దారు కార్యాలయాలు, అప్పటి వారి గృహాలు దర్శనమిస్తాయి. 1922– 24 మధ్య కాలంలో ఏజెన్సీలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు కొనసాగించిన మన్యం పితూరీ పోరాటాన్ని అణచివేసేందుకు బ్రిటిష్ పాలకులు నర్సీపట్నం కేంద్రంగా పోలీస్, సైనిక చర్యలు చేపట్టారు. ఆయన్ను కొద్దిరోజుల పాటు గృహ నిర్బంధం చేశారు. ఆనాటి నుంచి అల్లూరి సాయుధ పోరాటానికి ప్రతీకగా నర్సీపట్నం నిలుస్తోంది. బ్రిటిష్ కాలం నుంచి ఎందరో ప్రముఖులు సబ్ కలెక్టర్లుగా, ఏఎస్పీలుగా ఇక్కడ పనిచేయడంతో ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభించింది. యువ ఐఏఎస్, ఐపీఎస్‌లు శిక్షణ అనంతరం తమ తొలి పోస్టింగ్‌కు నర్సీపట్నం కోరుకుంటూ ఉంటారు. 120 ఏళ్ల పాటు గ్రామ పంచాయతీగానే కొనసాగి, 2012లో మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయింది. రాష్ట్రంలో అతి పురాతన రెవెన్యూ డివిజన్లలో ఒక్కటిగా గుర్తింపు పొందింది.


గొలుగొండ మండలంలో ధారమట్టం జలపాతం

నియోజకవర్గం స్వరూపం: జిల్లాలో రాజకీయంగా, చారిత్రాత్మకంగా ప్రాధాన్యం సంపాదించుకున్న నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం తొలుత గొలుగొండ నియోజకవర్గంలో విలీనమై ఉండేది. 1955 ఎన్నికల సమయంలో ఈ నియోజకవర్గానికి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండేవారు. 1962లో ఏకసభ్య నియోజకవర్గంగా నర్సీపట్నం అవతరించింది.

బలంగా అధికార పార్టీ...

నియోజకవర్గంలో అధికార పార్టీ గతంలో కంటే మరింత బలపడింది. అందరితో సౌమ్యంగా ఉండే ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఎనలేని అభివృద్ధి చేసి ప్రజల్లో ఆదరణ చూరగొన్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడుతో సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేస్తున్నారు. తాజాగా సీనియర్ నాయకుడు రుత్తల యర్రాపాత్రుడుతోపాటు పలువురు చేరికలతో పార్టీకి బలం చేకూరింది. మరోవైపు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇంటిపోరుతో సతమతమవుతున్నారు. దశాబ్దాలుగా నియోజకవర్గాన్ని ఏలిన ఆయన నోటి దురుసుతనంతోపాటు అవినీతికి కేరాఫ్‌గా మారడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రధానంగా నియోజకవర్గంలో కాపు, ఎస్సీ, ఎస్టీ కులాలు వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఉండగా, గతంలో టీడీపీకి వైపు ఉన్న బీసీలు ఈ దఫా అధికార పార్టీ పంచన చేరారు.


ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్


మాజీ ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడు

రాజకీయ పోరు : టీడీపీ ఆవిర్భావానికి ముందు తంగేడు రాజులే ఎక్కువ సార్లు ప్రాతినిధ్యం వహించారు. అనంతరం ఎమ్మెల్సీగా పని చేసిన రుత్తల లత్సాపాత్రుడు మనవడు చింతకాయల అయ్యన్నపాత్రుడు టీడీపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ వస్తున్నారు. 1962 నుంచి 2019 వరకు 14 సార్లు ఎన్నికలు జరగ్గా, 6 దఫాలు టీడీపీ విజయం సాధించింది. 2014లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్‌పై మంత్రి అయ్యన్నపాత్రుడు స్వల్ప ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2019లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి గణేష్ చేతిలో అయ్యన్నపాత్రుడు 24 వేల ఓట్ల తేడాతో ఘోర పరాజయం పొందారు.


నర్సీపట్నంలో కాఫీ క్యూరింగ్ యూనిట్

- బలిఘట్టం బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయం, పాకలపాడు గురుదేవుల ఆశ్రమం ఆధ్యాత్మిక కేంద్రాలుగా విరాజిల్లుతున్నాయి.
- నర్సీపట్నం ప్రజల ఆరాధ్య దైవం మరిడిమహాలక్ష్మి జాతర మూడేళ్లకోసారి నిర్వహిస్తుంటారు.
- నర్సీపట్నం నడిబొడ్డున హైవర్టు, కవర్టు బ్రిటిష్ సైనికాధికారుల సమాధులు ఉన్నాయి.
- నూతనంగా ఏర్పాటు కానున్న మెడికల్ కళాశాల, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలలు అందుబాటులో ఉండడంతో విద్యా కేంద్రంగా ప్రత్యేకతను సంతరించుకుంది.

నియోజకవర్గ ప్రత్యేకతలు

- ధారమట్టం, సరుగుడు జలపాతాలు పర్యాటక ప్రదేశాలుగా విరాజిల్లుతున్నాయి.
- ఉభయ రాష్ట్రాలకు సంబంధించి కాఫీ క్యూరింగ్ కేంద్రం నర్సీపట్నంలో ఉంది. ఇక్కడ శుద్ధి చేసిన మన్యం కాఫీకి విదేశాల్లో మంచి ఆదరణ లభిస్తోంది.
- విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల్లో 52 వేల ఎకరాలకు సాగు నీరందించే తాండవ రిజర్వాయరు ఉంది.
- విశాఖ ఉక్కు కర్మాగారానికి నీటిని సరఫరా చేస్తున్న ఏలేరు కాలువ ప్రాజెక్టుకు చెందిన డీప్ కట్ టన్నల్ సైతం ఇక్కడే ఉంది.
- సినీ దర్శకులు గుణశేఖర్, పూరీ జగన్నాథ్, పరశురామ్, టీవీ యాంకర్లు జోగినాయుడు, సైరాభానుతోపాటు ఇతర సినీ విభాగాల్లో పని చేస్తున్న పలువురు వర్ధమాన నటీనటులు, సహాయ దర్శకులు, మ్యూజిక్ డైరెక్టర్లు, చిత్ర నిర్మాతలు ఈ నియోజకవర్గానికి చెందిన వారే కావడం గమనార్హం.